క్లుప్తంగా

దంచి కొట్టిన వాన



బూర్గంపాడులో రహదారులపై ప్రవహిస్తున్న వర్షపు నీరు

బూర్గంపాడు: బూర్గంపాడు మండల వ్యాప్తంగా గురువారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. విపరీతమైన గాలితో కురిసిన వర్షానికి చాలాచోట్ల చెట్లు నేలకొరిగాయి.భారీ వర్షానికి రహదారులన్ని జలమయమయ్యాయి. విద్యుత్ స్తంభాలు నేలకొరగటంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఒక్కసారిగా వచ్చిన భారీవర్షానికి డ్రైయినేజీలలో నుంచి రహదారులపైకి నీరు చేరింది. భారీ వర్షానికి మామిడి కాయలు రాలిపోయాయి.

కాంగ్రెస్‌కు టీడీపీ మద్దతు

దమ్మపేట: గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగానే ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్తిస్థాయిలో మద్దతు ప్రకటిస్తున్నామని, కొందరు స్థానిక టీడీపీ నాయకులు తెలిపారు. గురువారం మండలంలోని మందలపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులతో కలసి టీడీపీ నాయకులు కొందరు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు మాట్లాడుతూ.. రఘురాం రెడ్డి గెలుపునకు కృషిచేస్తామని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు పర్వతనేని ప్రసాద్, ముళ్లపూడి వెంకటేశ్వరరావు, ప్రవీణ్ టీడీపీ నాయకులు గడ్డిపాటి సత్యం, పారుపల్లి భద్రం, కిషోర్, పెనికలపాటి కృష్ణయ్య పాల్గొన్నారు.

అపరిశుభ్రంగా వాటర్ ట్యాంకు

దమ్మపేట: తాగు నీటి వాటర్ ట్యాంకు అపరిశుభ్రంగా ఉందంటూ.. సోషల్ మీడియాలో గురువారం వైరల్ అయ్యింది. మండలంలోని రంగువారిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకటరాజపురం అను గ్రామంలో తాగునీటి ట్యాంకు అపరిశుభ్రంగా ఉంది. వాటర్ ట్యాంకును పరిశుభ్రం చేయకపోవడం వల్ల పక్కలకు నాచు పేరుకుపోయింది. కనీసం నీటి సరఫరాను కూడా ప్రతిరోజు క్రమం తప్పకుండా చేయట్లేదని స్థానికులు వాపోయారు. ఈ విషయాన్ని, ట్యాంకు ఫోటోను కొందరు సోషల్ మీడియాలో ప్రచారం చేశారు.

వేతనాలు చెల్లించాలి

భద్రాచలంటౌన్: హాస్టల్స్‌లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ వర్కర్లకు 15 నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని అందుకు అవసరమైన బడ్జెట్ విడుదల చేయించాలని కోరుతూ సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి గురువారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా కార్యదర్శి తేజ రమేష్ మాట్లాడారు. స్పందించిన మంత్రి తుమ్మల.. సమస్యను ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శులకు తెలియజేసి సాధ్యమైనంత త్వరగా వేతనాలకు బడ్జెట్ విడుదల చేయిస్తామని హామీ ఇచ్చారు. బ్రహ్మచారి, పద్మ, హీరాలాల్ పాల్గొన్నారు.

వైద్య శిబిరం

చర్లరూరల్: ఇటీవల కాలంలో చర్ల మండలంలో వైరల్ జ్వరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో లక్ష్మీకాలనీ, గుంపెనగూడెం, డబుల్ బెడ్‌రూం ప్రాంతల్లో వైద్య గురువారం వైద్య శిబిరాన్ని నిర్వహించి 52 మందికి పరీక్షలు చేపట్టారు. వారిలో ముగ్గురుకి జ్వరాలు ఉండడంతో చికిత్స అందించి మందులను పంపిణీ చేశామని కొయ్యూరు వైద్యాధికారి శ్రీధర్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌బీయస్‌కే వైద్యులు శిరీష, శ్యాంప్రసాద్, సిబ్బంది రాంప్రసాద్, లక్ష్మి, గీత, శిరీష, సరస్వతి, దుర్గ, స్వరూప, భారతి, ఆశా కర్యకర్తలు పాల్గొన్నారు.

సీపీఐ నాయకుడి మృతికి నివాళి

అశ్వాపురం: మండల పరిధిలోని మిట్టగూడెం గ్రామానికి చెందిన సీపీఐ పార్టీ మండల సీనియర్ నాయకుడు నీరుకొండ ప్రభాకర్ అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతి చెందారు. గురువారం మిట్టగూడెంలో ప్రభాకర్ మృతదేహానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఎంపీపీ ముత్తినేని సుజాత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య, సీపీఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, మండల కార్యదర్శి అనంతనేని సురేష్, నాయకులు, స్థానికులు ప్రభాకర్ మృతదేహానికి నివాళులు అర్పించారు. ప్రభాకర్‌కు ఒక్క కూతురు కావడంతో తండ్రికి కూతురు అరుణజ్యోతి అన్ని తానై తండ్రికి తలకొరివి పెట్టింది.

ఎన్డీ అభ్యర్థిని గెలిపించండి

గుండాల: ప్రజల కోసం, ప్రజా సమస్యల కోసం నిత్యం పోరాడే న్యూడెమొక్రసీ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మోకాళ్ల మురళీ కృష్ణను గెలిపించాలని ఆ పార్టీ కేంద్ర కమిటీ నాయకులు సాదినేని వెంకటేశ్వరరావు, ఆవునూరి మధులు పిలుపునిచ్చారు. మండలంలోని యాపలగడ్డ గ్రామంలో గురువారం ఆ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించగా.. వారు మాట్లాడారు. పార్టీ రాష్ట్ర నాయకులు జడ సీతారామయ్య, ఎంపీపీ ముక్తి సత్యం, జెడ్పీటీసీ వాగబోయిన రామక్క పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- పార్టీలో చేరిన వారిని ఆహ్వానించిన మంత్రి



భద్రాచలంఅర్బన్: కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి తుమ్మల

భద్రాచలంఅర్బన్: భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. భద్రాచలంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే పోదెం వీరయ్య సమక్షాన వీరు కాంగ్రెస్‌లో చేరగా రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తున్న కాంగ్రెస్‌ను లోక్‌సభ ఎన్నికల్లోనూ గెలిపించాలని, తద్వారా అభివృద్ధి, సంక్షేమ ఫలాలు సమపాళ్లలో అందుతాయని తెలిపారు. కాగా, ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి మహబూబాబాద్ ఎంపీగా పోరిక బలరాం నాయక్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు ఎస్.కె రసూల్, తోటకూరల రవి శంకర్, చింతిర్యాల రవికుమార్, యశోద రాంబాబు, బుడగం శ్రీనివాస్, అడబాల వెంకటేశ్వర్లు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్ తదితరులు పాల్గొన్నారు. కాగా, ఈ సమావేశంలో సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు బోడ వెంకట్ మాట్లాడుతూ మతోన్మాద బీజేపీని ఓడించేందుకే తెలంగాణలోని 16స్థానాల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ – కమ్యూనిస్టులు కలిసినందున బీజేపీ రాష్ట్రంలో ఒక్క సీటు గెలవబోదని స్పష్టం చేశారు. అనంతరం నాయకుడు పోతినేని సుదర్శన్‌రావు మాట్లాడారు.

చర్ల పంచాయతీలో..

చర్ల: చర్లకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు గురువారం కాంగ్రెస్‌లో చేరారు. భద్రాచలంలో వీరికి మంత్రి తుమ్మల నాగేశ్వరావు, డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్య, భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు కండువాలు కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో కాపుల కృష్ణార్జునరావు, మిడియం శోబారాణి, దినసరపు సంజీవరెడ్డి, సతీష్ తదితరులు ఉన్నారు.

హస్తం గుర్తుకు ఓటేయండి



ములకలపల్లి: కూలీలతో కలిసి మట్టి మోస్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

ములకలపల్లి: లోక్‌సభ ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఓటర్లను అభ్యర్థించారు. మండల కేంద్రంతోపాటు, పాతగంగారం, ముత్యాలంపాడు. జగన్నాథపురం, చింతపేట, రేగులకుంట గ్రామాల్లో గురువారం విస్తృత ప్రచారం చేశారు. ఉపాధి కూలీల వద్దకు వెళ్లి, మాట్లాడారు. వారితో కలసి మట్టి తవ్వారు, తట్టలతో మట్టి మోసారు. హస్తం గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్‌రావు, మాజీ జెడ్పీటీసీ బత్తుల అంజి, మాజీ సర్పంచ్ కారం సుధీర్, గాడి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రాఘురాంరెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ ఆ పార్టీ మండల అధ్యక్షుడు వనమా గాంధీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, బాణావత్ భీముడు, బోడా పద్మ, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

కరకగూడెం: మండల పరిధిలోని కన్నాయిగూడెం, భట్టుపల్లి గ్రామపంచాయతీలలో మిత్రపక్షాలతో కలసి కాంగ్రెస్ నాయకులు గురువారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ గెలిస్తేనే దేశం అభివృద్ధి వైపు పయనిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు పోలేబోయిన శ్రీవాణి, తోలెం నాగేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

చంద్రుగొండ: కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా లోక్‌సభ ఎన్నికల బరిలో ఉన్న రామసహాయం రాఘురాంరెడ్డికి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీ ఇద్దామని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మండలంలోని తిప్పనపల్లి గ్రామంలో గురువారం ఆయన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేసి పార్టీ విజయానికి పాటుపడాలని కోరారు.

పార్టీలో చేరిక..

తిప్పనపల్లి గ్రామంలో బీఆర్ఎస్‌పార్టీకి చెందిన జెట్పీ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ రసూల్, రావికంపాడు ఎంపీటీసీ భూక్యా రాజి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఎమ్మెల్యే సాదారంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ బాణోత్ పార్వతి, ఎంపీటీసీ లంకా విజయలక్ష్మి, భోజ్యానాయక్, సారేపల్లి శేఖర్, ఇంజం అప్పారావు, ఎస్డీ సైదా, దారం గోవిందరెడ్డి, ఎండి.ఇమ్రాన్, ఎండి.వసీం పాల్గొన్నారు.

నామా గెలుపునకు ప్రచారం

అన్నపురెడ్డిపల్లి: పార్టీల అభ్యర్థుల విజయం కోసం గ్రామాలలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం చేస్తున్నారు. గురువారం మండలంలోని అబ్బుగూడెం, పెంట్లం గ్రామాలలో గురువారం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామా గెలుపు కోసం మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి నామా నాగేశ్వరరావును గెలిపించాలని కోరారు. ఆయన వెంట ఆ పార్టీ నాయకులు జెడ్పీటీసీ భారత లాలమ్మ,బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, కొత్తూరి వెంకటేశ్వర్లు, భూపతి నరసింహారావు, గోపీనాథ్, వేముల హరీష్, రమేష్ తదితరులు ఉన్నారు.

చంద్రుగొండ: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు ఇచ్చిన ఆరుగ్యారంటీల హామీలను విస్మరించిందని మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు విమర్శించారు. మండలంలోని తిప్పనపల్లి గ్రామంలో ఉపాధి కూలీల వద్ద గురువారం మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కూలీలకు మజ్జిగ పాకెట్లు పంపిణీ చేశారు. ప్రశ్నించే గొంతుక అయిన నామా నాగేశ్వరరావును గెలిపించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో జెట్పీటీసీ కొడకండ్ల వెంకటరెడ్డి, దార వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ నరుకుళ్ళ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో భక్తులకు అన్నదానం

మణుగూరురూరల్: మండలంలోని సాయినగర్‌లో ఉన్న షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా సాయినాథునికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అన్నదాత మాదాసు సాయిబాబా దంపతులు, వారి కుమారులు మాదాసు అరవింద్‌కుమార్–దీపా జ్యోతి దంపతులు, నాగేంద్రకుమార్–ఉషారాణి దంపతులు, కుటుంబ సభ్యులు రామ్ సాయికుమార్, దినేష్ కుమార్, నూతన, గోపీచంద్‌లు సాయినాథుడినిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం అన్నదాతలను ఆలయకమిటి సభ్యులు శాలువాతో సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, బాలకేశ వరావు, అర్చకులు పవన్ కుమార్ వర్మ, గుమస్తా వెంకన్న, సాయి సేవకులు పాల్గొన్నారు.

బలరాం నాయక్‌ను గెలిపించాలి

చర్ల: సరిహద్దు అటవీ ప్రాంత గ్రామాల్లో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ముమ్మరంగా ప్రాచారాన్ని నిర్వహించారు. కుర్నపల్లి, బోదనెల్లి, ఎర్రబోరు, పులిగుండాల, కొండెవాయి తదితర గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ను గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మణుగూరురూరల్: పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఐ, సీపీఎం, టీడీపీలు బలపర్చిన కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండల, పట్టణ ప్రాంతాల్లో నాయకులు గురువారం కరపత్రాలను పంపిణీ చేస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భువన గిరి శివ, సామా శ్రీనివాస్‌రెడ్డి, పాతూరి వెంకన్న, సీపీఐ నాయకుడు దుర్గ్యాల సుధాకర్, సీపీఎం నాయకుడు ఎస్.వెంకట్రావు, టీడీపీ నాయకుడు రాజా తదితరులు పాల్గొన్నారు.

అశ్వాపురం: కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా గ్రామాలలో గురువారం కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, టీజేఎస్ నాయకులు, కార్యకర్తలు గడప గడపకు తిరుగుతూ.. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలు, ఎన్నికల మ్యానిఫెస్టో వివరించారు. హస్తం గుర్తుపై ఓట్లు వేసి మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాంనాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి కూలీలకు మజ్జిగ పంపిణీ చేసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. కార్యక్రమాల్లో సీనియర్ నాయకుడు గాదె కేశవరెడ్డి, ఎంపీపీ ముత్తినేని సుజాత, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అశ్వాపురం: బట్టీలగుంపులో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ చేస్తున్న ఎంపీపీ

వీధికెక్కిన వర్గ పోరు

ములకలపల్లి: కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న వర్గ విబేధాలు బహిర్గతమయ్యాయి. గురువారం ములకలపల్లికి వచ్చిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఎదుటే స్థానిక పరిస్థితులపై కొందరు ప్రశ్నించడం నివురుగప్పిన నిప్పులా దాగున్న అసమ్మతిని తేటతెల్లం చేశాయి. ములకలపల్లిలో బూత్‌స్థాయి సమావేశం ముగించుకుని తన వాహనం వద్దకు వస్తున్న ఎమ్మెల్యే జారేను.. కాంగ్రెస్ నాయకులు ఆపి, తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఇటీవల నిర్వహించిన ఖమ్మం ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి పర్యటన సమాచారాన్ని కనీసం తమకు ఎందుకు తెలుపలేదంటూ మండల బాధ్యుణ్ణి ప్రశ్నించారు. కావాలనే కొందరిని దూరంగా పెడుతూ ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యేకు తెలియజేశారు. ఈ అంశంపై దృష్టిసారించాలని విన్నవించారు.

పోలీసుల ఫ్లాగ్‌మార్చ్

చర్ల: పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతగా కొనసాగేందుకు, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు దుమ్ముగూడెం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి ప్రారంభమైన ఈ ఫ్లాగ్ మార్చ్.. లక్ష్మీనగరంలోని ప్రధాన రహదారి గుండా కొనసాగింది. ఈ సందర్భంగా ఎస్సైలు గణేష్, కేశవరావులు మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. సివిల్, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

ఆర్థిక చేయూత

బూర్గంపాడు: సారపాక ఐటీసీ పీఎస్‌పీడీ జిమ్ ట్రైనర్ నాగరాజు కుమారులు గురువిద్వాన్, రిషికేష్‌లు ఇటీవల రాష్ట్రస్థాయి క్రికెట్‌లో రాణిస్తుండగా.. వీరిని మరింతగా ప్రోత్సహించాలని టీఎస్‌టీయూసీ ప్రెసిడెంట్ కనకమేడల హరిప్రసాద్ వారి శిక్షణ నిమిత్తం గురువారం రూ.50వేల ఆర్థిక చేయూతనందించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ.. చిన్నవయసులోనే క్రికెట్‌లో అద్భుతంగా రాణిస్తున్న గురు విద్వాన్, రిషికేష్‌లు తగు శిక్షణ తీసుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చూపాలని ఆకాంక్షించారు.

పిన్నెల్లికి పరామర్శ

బూర్గంపాడు: మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని గురువారం భద్రాచలం దేవస్థానం ట్రస్ట్‌బోర్డు మాజీ చైర్మన్ యడమకంటి రోశిరెడ్డి పరామర్శించారు. ఎన్నికల ప్రచారంలో ఉన్న పిన్నెల్లి సతీమణిపై, కార్యకర్తలపై తెలుగుదేశం శ్రేణులు భౌతికదాడులకు పాల్పడటం హేయమైన చర్య అని ఈ సందర్భంగా రోశిరెడ్డి వాఖ్యానించారు. ఈ సందర్భంగా భద్రాచలం ఆలయ శేషవస్త్రాలు, లడ్డు ప్రసాదాలను అందించారు. పిన్నెల్లి ఎమ్మెల్యేగా గెలవాలని భద్రాచలం రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు.

బీజేపీ కార్నర్ మీటింగ్

చంద్రుగొండ: బీజేపీని మరోమారు గెలిపించి మోడీని మూడోసారి ప్రధానిని చేద్దామని ఆ పార్టీ మండల అధ్యక్షుడు భోగి కృష్ణ అన్నారు. మండలంలోని తుంగారం గ్రామంలో గురువారం ఆ పార్టీ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కృష్ణ మాట్లాడుతూ.. ఎంపీగా తాండ్ర వినోద్‌రావుకు కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. పార్టీ నాయకులు గుగులోతు రాజేష్‌నాయక్, మోహన్‌నాయక్, మరకాల రవిందర్‌రెడ్డి, జంగా సత్యనారాయణరెడ్డి, రాంపండు, గుగులోత్ శ్రీనివాస్, పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం..

మణుగూరురూరల్: బీజేపీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి అజ్మీరా సీతారాంనాయక్‌ను గెలిపించాణలని కోరుతూ.. ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు ఆధ్వర్యంలో గురువారం విస్తృత ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని పగిడేరు, రామానుజవరం, తిర్లాపురం, విప్పలసింగారం గ్రామపంచాయతీల గ్రామాల్లో కరపత్రాలను పంపిణీ చేస్తూ.. ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు.నాయకులు సోడే నవీన్, మునిగెల శ్రీరామ్, జూపల్లి శ్రీను, గంటా హరిప్రసాద్, దాచేపల్లి అశోక్, సాంబశివరావు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపైనే విద్యార్థుల భవిష్యత్



పాఠశాల ఉపాధ్యాయులను అభినందిస్తున్న సబ్ జైల్ సూపరింటెండెంట్

చర్ల: విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల పైనే ఆధారపడి ఉంటుందని, వారి ఉన్నతులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు మరింతగా కృషి చేయాలని భద్రాచలం సబ్ జైల్ సూపరింటెండెంట్ ఉపేందర్ అన్నారు. దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరంలో గల మొడోన్నా పాఠశాలలో విద్యార్థులను అభినందించేందుకు ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ఆయన మాట్లాడారు. మొడోన్నా పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు నవోదయ విద్యాలయంకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు.వీరిని నవోదయ విద్యాలయం ప్రవేశ పరీక్షకు సిద్ధం చేసిన ఉపాధ్యాయులు అభినందనీయులన్నారు. ఇదే స్ఫూర్తితో విద్యార్థులను ఉన్నతులుగా తీర్చి దిద్దేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి ఉంచాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, నవోదయ పాఠశాలలకు ఎంపికైన విద్యార్థులను సత్కరించారు. కార్యక్రమంలో నంబూరి రూపారాణి, ఉపాధ్యాయులు కామరాజు, మంగపతి, శశిరేఖ, జయమ్మ, హారిక, పావని పాల్గొన్నారు.

రోడ్డుపై మట్టి కుప్పలు చదును

దమ్మపేట: దమ్మపేట ప్రధాన రహదారి నుంచి రాంజీ కుంట(చెరువు) కట్టకు మధ్య ఉన్న మట్టి రోడ్డుకు ఒక పక్కన సైడ్ డ్రెయినేజీ గోతిని తవ్వి, రోడ్డుపై గుట్టలుగా పోసిన మట్టిని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో జేసీబీ యంత్రంతో గురువారం చదును చేయించారు. రోడ్డుపై కుప్పలుగా ఉన్న మట్టితో వాహనదారులకు, పాదచారులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఈ నెల 3న సాక్షిలో 'రోడ్డుపై మట్టి దిబ్బలు' అను శీర్షికన 'సాక్షి'లో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దమ్మపేట గ్రామ పంచాయితీ కార్యదర్శి మట్టు చదును పనులు చేపట్టారు. దీంతో రాంజీ కుంట మీదుగా అర్బన్ కాలనీకు వెళ్లడానికి మార్గం సుగుమం అయింది. కాగా, ఈ డ్రెయినేజీని రోడ్డుకు మధ్య భాగంలో తవ్వించడం వల్ల రోడ్డు వెడల్పు తగ్గిపోయి, ఇరుకుగా మారింది. ఈ కారణంగా రోడ్డుపై ఆటో, ట్రాక్టరు వంటి వాహనాల రాకపోకలకు శాశ్వతంగా అంతరాయం ఏర్పడింది. ఈ సమస్యకు కారణమైన పంచాయతీ అధికారులపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై దమ్మపేట పంచాయతీ కార్యదర్శిని ప్రవీణ్‌కుమార్ వివరణ కోరగా.. పార్లమెంట్ ఎన్నికల అనంతరం డ్రెయినేజీని పరిశీలించి, తగు నిర్ణయం తీసుకుంటానని తెలిపారు.

'బీఆర్ఎస్ కార్యకర్తలెవరూ కాంగ్రెస్‌లో చేరలేదు'

భద్రాచలంఅర్బన్/చర్లరూరల్: బీఆర్ఎస్ కార్యకర్తలు 300 మంది కాంగ్రెస్‌లో చేరారని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని పార్టీ నియోజకవర్గ నాయకుడు మానే రామకృష్ణ తెలిపారు. కాంగ్రెస్‌లో చేరినట్లు చెబుతున్న వారు ఇప్పటికే బీఆర్ఎస్‌కు రాజీనామా చేయగా, మరికొందరిని తామే సస్పెండ్ చేశామని పేర్కొన్నారు. ఈమేరకు క్షేత్ర స్థాయిలో తమ పార్టీ బలంగా ఉందని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. కాగా, చర్లలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సోయం రాజారావు మాట్లాడుతూ ఒకిరిద్దరు పార్టీని వీడినంత మాత్రాన నష్టమేమీ లేదని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీకి వ్యతిరేకంగా పనిచేశారని కొందరిని ఇప్పటికే దూరంగా ఉంచామని పేర్కొన్నారు.

మలేరియా స్క్రీనింగ్ సర్వే



అశ్వారావుపేటరూరల్: రక్త నమూనాలు సేకరిస్తున్న వైద్య సిబ్బంది

అశ్వారావుపేటరూరల్: మండలంలోని వినాయకపురం పీహెచ్‌సీ పరిధిలోని తిరుమలకుంట కాలనీ, గుమ్మడవల్లి పీహెచ్‌సీ పరిధిలోని జగన్నాథపురం గ్రామాల్లో వైద్యశాఖ సిబ్బంది ఆధ్వర్యంలో గురువారం మలేరియా స్క్రీనింగ్ సర్వేను నిర్వహించారు. ఆయా గ్రామాల్లో శిబిరాలను నిర్వహించి 486 మంది మలేరియా పరీక్షలు చేశారు. సబ్ యూనిట్ అధికారి అజ్మీర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. మలేరియా ప్రభావిత గ్రామాల్లో నిర్వహిస్తున్న సర్వేకు సహకరించి, ప్రతి ఒక్కరూ పరీక్షలు చేసుకోవాలని కోరారు. అదే విధంగా అధిక ఎండల పట్ల జాగ్రత్తలు పాటించి, వడదెబ్బకు గురి కాకుండా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమాల్లో హెచ్‌వి.దుర్గమ్మ, సిబ్బంది రవి, విజయ్‌రెడ్డి, సత్యనారాయణ, భాస్కర్, ప్రసాద్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

చర్లరూరల్: మండలంలోని వెంకటచెరువు గ్రామంలో గురువారం కొయ్యూరు పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీధర్ ఆధ్వర్యంలో మలేరియా ముందస్తు పరీక్షలు నిర్వహించారు. 60 మందికి రక్తనమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించగా అందరికీ నెగిటివ్ రావడం జరిగిందని వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది హనుమంతు, రామకృష్ణ, సమ్మక్క, ధర్మారావు, నరసింహారావు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని ఓడించండి

ములకలపల్లి: లోక్‌సభ ఎన్నికల్లో మతన్మాద బీజేపీని ఓడించాలని జమాతే ఇస్లామీ హింద్ (జేఐహెచ్) జాతీయ సభ్యుడు ఎండి.ఉస్మాన్‌ఖాన్ పిలుపునిచ్చారు. జగన్నాథపురంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మతాన్ని అడ్డుపెట్టుకొని పరిపాలన సాగిస్తున్న బీజేపీపీ నిలువరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈమేరకు జేఐహెచ్ తీర్మానం చేసిందన్నారు. ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

అశ్వారావుపేటరూరల్: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ ఓడించి, ఇండియా కూటమిను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) కేంద్ర కమిటీ నాయకులు కెచ్చెల రంగారెడ్డి కోరారు. గురువారం మండలంలోని గుమ్మడవల్లి పంచాయతీ పరిధిలోని కొత్తూరు గ్రామంలో పూసం చెల్లయ్య సంస్మరణ సభకు ఆయన హాజరయ్యారు. ఇటివలె మృతి చెందిన చెల్లయ్య చిత్ర పటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సంస్మరణ సభలో మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో పార్టీ నిర్మాణానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమిను బలపర్చాలని కోరారు. కార్యక్రమంలో నాయకలు గోగిన పల్లి ప్రభాకర్, కంగాల కల్లయ్య పాల్గొన్నారు.

కవితను మరోమారు గెలిపించండి



మణుగూరురూరల్: ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బూర్గంపాడు: ఉపాధి హామీ పని ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం విస్తృతంగా సాగుతుంది. ఉపాధి హామీ కూలీలను కలసి నాయకులు ఓట్లను అభ్యర్థిస్తున్నారు. గురువారం నాగినేనిప్రోలు, వేపలగడ్డ గ్రామాలలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలను జెడ్పీటీసీ సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత కలసి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు.

మణుగూరురూరల్: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవితను గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ముత్యంబాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం మండల పరిధిలోని విజయనగరం గ్రామపంచాయతీ బుర్దనయ్యకుంట, నాగులమ్మగుడి, ఎర్ర లక్ష్మయ్య కుంటలలో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీలను కలుసుకుని మాలోత్ కవితను ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పెండ్యాల నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు అక్కి నరసింహరావు, వేర్పుల సురేష్, కంపర్ల నాగేశ్వరరావు, చింతల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అశ్వాపురం: మండల పరిధిలోని అశ్వాపురం, ఆనందాపురం, సంద్రలబోడు, అమెర్దతో పాటు మండలంలో పలు గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ ఆధ్వర్యంలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు గురువారం ముమ్మరంగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి కూలీలను కలిసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోత్ కవితను గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో జెడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, గద్దల రామకృష్ణ, ఈదర సత్యనారాయణ, సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి, భూక్యా చందూలాల్, ఏనుగుల సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చర్లరూరల్: మహబూబాబాద్ పార్లమెంటు బీఆర్‌యస్ అభ్యర్థి మాలోత్ కవిత విజయాన్ని కాంక్షిస్తూ.. బీఆర్‌యస్ శ్రేణులు గురువారం మండలంలోని తేగడ, కుదునూరు, కలివేరు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. తేగడలో ఉపాధి పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి మహబూబాబాద్ ఎంపీగా మాలోత్ కవితను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. బీఆర్‌యస్ పార్టీ మండల అధ్యక్షుడు సోయం రాజారావు, కార్యదర్శి పోలిన లంకరాజు, ఎంపీపీ గీద కోదండ రామయ్య, భద్రాచలం డివిజన్ బీఆర్‌యస్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, రామకృష్ణ, రాము పాల్గొన్నారు.

కరకగూడెం: మాలోత్ కవితను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ పినపాక మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పినపాక మండలంలోని అమరారం గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకులు ముక్కు వెంకటేశ్వరెడ్డి, అమరారం ఎంపీటీసీ కాయం శేఖర్, మాజీ సర్పంచ్ మొగిలిపల్లి నర్సింహారావు, కొట్టెం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.